ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 04.11.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బీహార్‌లో మొదటి దశ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం ముగుస్తుంది. వివిధ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు, సీనియర్ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.

2. భారత్-EU మధ్య వాణిజ్యాన్ని విస్తరించడం , పెట్టుబడులను ఆకర్షించడం పై దృష్టి సారించాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది.

3. వన్డే ప్రపంచకప్ టైటిల్ విజేతగా నిలిచిన భారత మహిళల క్రికెట్ జట్టుకు బీసీసీఐ 51 కోట్ల రూపాయల నజరానా ప్రకటించింది.

4. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఈరోజు ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**BIHAR CAMPAIGNING**

బీహార్‌లో మొదటి దశ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం ముగుస్తుంది. 18 జిల్లాల్లో ని 121 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొదటి దశలో ఈనెల 6న పోలింగ్ జరుగుతుంది. స్టార్ క్యాంపెయినర్లు, NDA, మహాఘటబంధన్, పోటీలో ఉన్న ఇతర పార్టీల సీనియర్ నాయకులు ఈరోజు ముమ్మరంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డా ఈరోజు భోజ్‌పూర్, గయా జీ లలో ఎన్నికల ర్యాలీలను ఉద్దేశించి ప్రసంగిస్తారు . రక్షణ

మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వైశాలి , పాట్నా, సహర్సా, ముంగేర్ జిల్లాల్లో బహిరంగ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా - దర్భంగా, తూర్పు చంపారన్, పశ్చిమ చంపారన్ జిల్లాల్లో ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తారు. మహాఘట్బంధన్ నుండి , సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ - గయా జీ , ఔరంగాబాద్ లలో ప్రచారం చేస్తారు. మహాఘట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజశ్వి ప్రసాద్ యాదవ్ - సమస్తిపూర్ , బెగుసరాయ్, సహర్సా, దర్భంగా, ముజఫర్‌పూర్, వైశాలి జిల్లాల్లోని వివిధ నియోజకవర్గాలలో 17 ఎన్నికల సమావేశాలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ - మహాఘట్బంధన్ అభ్యర్థులకు మద్దతుగా గయా జీలో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

NSD

**PM-MERA BOOTH SABSE MAZBOOT**

బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేరా బూత్ సబ్ సే మజ్బూత్ అంశంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు బిహార్ మహిళలతో ముచ్చటిస్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను గెలిపించడంలో మహిళలు కీలక పాత్ర పోషించబోతున్నారంటూ ఆయన సామాజిక మధ్యమంలో పోస్ట్ చేశారు. ప్రచారంలో మహిళలు చురుగ్గా పాల్గొనడం బలమైన ప్రజాస్వామ్య ప్రక్రియను సూచిస్తోందన్నారు.

NSD

**EC-SIR**

ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం నేటి నుంచి తొమ్మిది రాష్ట్రాలు , మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపడుతుంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, గోవా, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులు , లక్షద్వీప్, పుదుచ్చేరి ఈ జాబితాలో ఉన్నాయి. ఈ రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తం 51 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఈరోజు నుంచి డిసెంబరు 4

వరకు ఈసీ ఓటర్ల వివరాల సేకరణ నిర్వహిస్తుంది. డిసెంబరు 9న ఓటర్ల జాబితా ముసాయిదాను విడుదల చేస్తుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న తుది ఓటర్ల జాబితా ప్రచురణతో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ముగుస్తుంది. ఈ జాబితాలోని పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిల్లో 2026లో ఎన్నికలు నిర్వహిస్తారు. అస్సాంలోనూ వచ్చే ఏడాది ఎన్నికలు ఉండగా.. అక్కడ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కోసం ప్రత్యేక తేదీని ప్రకటిస్తారు. మరోవైపు, తొలి విడతలో భాగంగా బీహార్ లో 7.42 కోట్ల మంది ఓటర్ల జాబితాను ఈసీ సెప్టంబర్ 30న ప్రచురించింది.

NSD

**JITIN PRASADA-MEETING**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఈరోజు బుకారెస్ట్‌లో రొమేనియా మంత్రి ఓనా-సిల్వియా టోయుతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భారత్-EU మధ్య వాణిజ్యాన్ని విస్తరించడం, పెట్టుబడులను ఆకర్షించడంపై దృష్టి సారించాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం లోపు ఇరు దేశాల మధ్య పరస్పరం ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ముగింపు దిశగా పని చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి . 2024-25 ఆర్థిక సంవత్సరంలో రొమేనియాకు భారత్ ఎగుమతులు 1.03 బిలియన్ డాలర్లు దాటాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. పెట్రోలియం ఉత్పత్తులు, ఇంజనీరింగ్ వస్తువులు , ఫార్మాస్యూటికల్స్, సిరామిక్స్ వంటి ప్రాధాన్యతా రంగాలలో సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి , రెండు వైపులా మార్కెటింగ్ ను మెరుగుపరచడానికి సహకారాన్ని మరింత సులభతరం చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి.

NSD

**PREZ - KAINCHI DHAM**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు నైనితాల్ లోని నీమ్ కరోలి బాబా ఆశ్రమం , కైంచి ధామ్‌ను సందర్శిస్తారు. ముర్ము ఈరోజు నైని తాల్ లోని కుమావున్ విశ్వ విద్యాలయం 20వ స్నాతకోత్సవానికి కూడా హాజరవుతారు. ఆమె ఉత్తరాఖండ్‌లో మూడు రోజుల పర్యటనలో రెండవ రోజు నిన్న నైనిటాల్‌కు చేరుకున్నారు.

NSD

**KISHAN REDDY**

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశకు సంబంధించి సవరించిన సవివర ప్రతిపాదనలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంకా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉందని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు తొలి దశలోని 69.2 కిలో మీటర్ల ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని ఇప్పటికే నిర్ణయించిన నేపథ్యంలో మంత్రి ఈ విషయం తెలిపారు. ఈ ఒప్పందంపై కేంద్రానికి ఇంకా అధికారికంగా సమాచారం అందలేదని మంత్రి తెలిపారు.

MSL/NSD

**AIR INDIA FLIGHT**

ఆదివారం అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో నుండి ఢిల్లీకి బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం అనుమానిత సాంకేతిక సమస్య కారణంగా మంగోలియాలోని ఉలాన్‌బాతర్‌లో ముందుజాగ్రత్తగా దారి మళ్లించా రు. విమానం ఉలాన్‌బాతర్‌లో సురక్షితంగా ల్యాండ్ అయిందని, అవసరమైన తనిఖీలు జరుగుతున్నాయని ఎయిర్ ఇండియా - సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపింది. వీలైనంత త్వరగా ప్రయాణికులను వారి గమ్యస్థానానికి చేర్చడానికి ప్రయత్నిస్తున్నట్లు ఎయిర్‌లైన్స్ తెలిపింది.

NSD

**BCCI - 51 CRORE PRIZE**

వన్డే ప్రపంచకప్ టైటిల్ విజేతగా నిలిచిన భారత మహిళల క్రికెట్ జట్టుకు బీసీసీఐ 51 కోట్ల

రూపాయల భారీ నజరానా ప్రకటించింది. వరల్డ్ కప్ టైటిల్ విజయంలో కీలకంగా వ్యవహరించిన ప్లేయర్లు , సహాయక సిబ్బంది , సెలెక్షన్ కమిటీ సభ్యులకు ఈ నజరానా అందిస్తున్నట్లు బీసీసీఐ కార్య దర్శి దేవజిత్ సైకియా ప్రకటించారు. అద్భుత ప్రదర్శన తో జట్టుకు చారిత్రక విజయమందించిన అందరికీ గుర్తింపుగా నగదు ప్రోత్సాహం ఇస్తున్నట్లు తెలిపారు.

NSD

**IMD-WEATHER**

అండమాన్, నికోబార్ దీవులలో ఈరోజు ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆంధ్రప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్, లడఖ్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, తెలంగాణ, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రదేశాలలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులు ఉంటాయని పేర్కొంది. అండమాన్ సముద్రం, తూర్పు-మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు , ఈశాన్య బంగాళాఖాతంలోని పరిసర ప్రాంతాలలో కూడా తుఫాను వాతావరణ పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

NSD

తుమ్మల లేఖ

ఎకరానికి ఏడు క్వింటాళ్ల పత్తినే కొనుగోలు చేయాలనే సీసీఐ నిబంధనను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. 20 వరకు తేమ శాతం ఉన్నా కొనాలని కోరారు. ఈ మేరకు కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు, సీసీఐ ఎండీ లలిత్ కుమార్ గుప్తాలకు మంత్రి నిన్న లేఖ రాశారు.

డెస్క్

**BIHAR CAMPAIGNING**

The campaigning for the first phase of assembly elections in Bihar will end this evening. The campaigning will end at 5 PM in 121 assembly

constituencies spread over 18 districts. Voting for this phase will be held on 6th of November under tight security. Star campaigners and senior leaders of the NDA, Mahagathbandhan, and other parties in the fray will make their last ditch effort today to woo the voters. More from our correspondent:

**[V/C -DHARMENDRA RAI-BIHAR - 53 SECS]**

"On the last day of campaigning for the first phase of the assembly elections, BJP National President J. P. Nadda will address election rallies in Bhojpur and Gaya Ji today and Defence Minister Rajnath Singh will address separate public meetings in Vaishali, Patna, Saharsa, and Munger districts. Union Home Minister Amit Shah will campaign in support of NDA candidates in Darbhanga, East Champaran, and West Champaran districts. From the Mahagathbandhan, senior Congress leader Rahul Gandhi will campaign in Gaya Ji and Aurangabad. The Mahagathbandhan Chief Ministerial candidate Tejashwi Prasad Yadav will address 17 election meetings in different constituencies across Samastipur, Begusarai, Saharsa, Darbhanga, Muzaffarpur, and Vaishali districts. Samajwadi Party President Akhilesh Yadav will address a public meeting in Gaya ji in support of Mahagathbandhan nominees. ***DHARMENDRA KUMAR RAI, AKASHVANI NEWS, PATNA."***

**MN DP-I 04.11.2025**

**JITIN PRASADA-MEETING**

Minister of State for Commerce and Industry Jitin Prasada today held a bilateral meeting with Romania's Minister Oana-Silvia Țoiu in Bucharest. The Ministry of Commerce and Industry said that the discussions during the meeting focused on expanding trade, attracting investment, and strengthening resilient supply chains within the broader India-EU economic framework. Both sides agreed to work towards the conclusion of a fair, balanced, and mutually beneficial India-EU Free Trade Agreement (FTA), within this year. Both Ministers further reviewed the stable trade and investment ties between India and Romania. The Ministry added that India's exports to Romania crossed 1.03 billion dollars in financial year 2024-25, while overall bilateral trade reached about 2.98 billion dollars in financial year 2023-24. Both sides agreed to deepen supply-chain linkages in priority sectors such as petroleum products, engineering goods, pharmaceuticals, and ceramics, and to facilitate collaboration in standards, testing, and investment partnerships to enhance market access on both sides.

**PRIYA/1005HRS**

**SHUKLA MP-II 04.11.2025**

**AIR INDIA FLIGHT**

Delhi-bound Air India's flight AI174 that took off from San Francisco in US on Sunday was diverted to make a precautionary landing at Ulaanbaatar in Mongolia due to a suspected technical issue. In a social media post, Air India said that the aircraft landed safely at Ulaanbaatar and is undergoing the necessary checks. The airlines also said that it is working closely with its partners to support all affected passengers and get them on their way to the destination as soon as possible.

**VISHAL/IANS/0810**

**SHUKLA MP-1 04.11.2025**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has predicted thunderstorms accompanied by lightning and gusty winds over the Andaman and Nicobar Islands for today. Similar weather conditions are expected at isolated places over Andhra Pradesh, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Tamil Nadu, Puducherry, Karaikal, Telangana, and Uttarakhand. The Met Department has also predicted squally weather conditions over the Andaman Sea, parts of the east-central Bay of Bengal, and adjoining areas of the northeast Bay of Bengal. Meanwhile, the weather agency has also forecast light rainfall at isolated places of Delhi- NCR.

According to the Central Pollution Control Board , air quality in the Delhi-NCR region continues to remain in the very poor category, with an average Air Quality Index - AQI of 309 recorded at 7 a.m. today. The sub-committee of the Commission for Air Quality Management has already imposed Graded Response Action Plan- GRAP-2 under the restrictions in the National Capital Region.

As per the AQI scale, an index value between 0 and 50 is considered good, 51 to 100 satisfactory, 101 to 200 moderate, 201 to 300 poor, and 301 to 400 very poor. An AQI between 401 and 450 falls under the severe category.

**NITIKA/AMAN/0705**

**SHUKLA MP-I 04.11.2025**

**EC-SIR**

The Election Commission of India (EC) will launch the second round of its Special Intensive Revision (SIR) exercise today, covering nine states and three Union territories with a combined electorate of around 51 crore. The large-scale revision of the electoral rolls will conclude with the publication of the final voter list on February 7, 2026. This marks the second phase of the SIR, following its implementation in Bihar, where the final electoral roll containing nearly 7.42 crore names was published on September 30. The new phase will include the Andaman and Nicobar Islands, Lakshadweep, Chhattisgarh, Goa, Gujarat, Kerala, Madhya Pradesh, Puducherry, Rajasthan, Tamil Nadu, Uttar Pradesh, and West

Bengal. Among these, Tamil Nadu, Puducherry, Kerala, and West Bengal are due for assembly elections in 2026. Assam, another state headed for polls that year, will not be part of this round due to an ongoing Supreme Court-supervised verification of citizenship under the provisions of the Citizenship Act. The SIR will begin with the enumeration stage today and continue until December 4. Draft electoral rolls will be released on December 9, followed by the final publication on February 7, 2026. This will be the ninth such revision since independence, the last one having taken place between 2002 and 2004. According to the EC, the SIR aims to ensure that no eligible citizen is left out of the rolls while removing ineligible names, including illegal migrants. The process involves verifying voters' place of birth, which officials say will help identify non-citizens, particularly in light of recent crackdowns on illegal migrants from Bangladesh and Myanmar.

**CB/NET/0355**

**SHUKLA MP-I 04.11.2025**

**PREZ - KAINCHI DHAM**

President Draupadi Murmu will visit Neem Karoli Baba's ashram, Kainchi Dham in Nainital this morning. Kainchi Dham Temple management said that due to the President's visit, devotees have been urged to come to the temple only after 12 noon today. President Murmu will also attend the 20th convocation ceremony of Kumaon University, Nainital today. She arrived in Nainital yesterday, the second day of her three-day visit to Uttarakhand.

**SHUKLA MP-I 04.11.2025**

**PM-MERA BOOTH SABSE MAZBOOT**

Under the Mera Booth Sabse Mazboot initiative, Senior BJP leader and Prime Minister Narendra Modi will interact with women in Bihar today. In a social media post, Mr Modi expressed his enthusiasm for the upcoming discussion, noting that women are contributing with great dedication to ensure the victory of the BJP-NDA alliance in the Bihar Assembly elections. He further emphasized that their active participation in the campaign is strengthening the journey of democratic process in Bihar.

**CB/SAKLEN/0448**

**SHUKLA::ANJALI MP-I 04.11.2025**

**KISHAN REDDY**

Union Coal Mines Minister G. Kishan Reddy has asserted that the Telangana government is yet to submit the revised Detailed Project Report (DPR) for the proposed second phase of the Hyderabad Metro Rail. This follows the State's decision to take over Phase One of the 69.2 km project from the concessionaire L&T Metro Rail Hyderabad (L&TMRH). Speaking to the media in Hyderabad yesterday, Mr Reddy said the Centre has not been formally informed about the agreement. He said his inquiries with Union Minister for Housing and Urban Affairs Manohar Lal Khattar revealed that the revised DPR is yet to be submitted. The Telangana State government last month announced its decision to pay 2,100 crore rupees to L&T towards its equity investment and assume the project's debt of approximately 13 thousand crore rupees for Phase One. This move is aimed at forming a Joint Venture (JV) with the Centre to access funding from multilateral agencies such as JICA, at an interest rate of 2 per cent for the second phase. The proposed 76.4 km expansion, estimated to cost over 24 thousand crore rupees, will span five corridors across the twin cities.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0605**